ములుగురూరల్ : ఓట్లు అభ్యర్థిస్తున్న సుధీర్‌యాదవ్, నాయకులు

ఏటూరునాగారం : ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు


వెంకటాపురం(నూగూరు) : బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

గోవిందరావుపేట : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆఖరి రోజు ప్రచార జోరు

- రాకేశ్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ ప్రచారం
- పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించిన నాయకులు
- ప్రశ్నించే గొంతుకను ఎంచుకోవాలని వేడుకోలు
- ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ఇంటింటికీ శ్రేణులు
- రాకేశ్‌రెడ్డి గెలుపుతో పట్టభద్రుల సమస్యల పరిష్కారం

ములుగురూరల్/ఏటూరునాగారం/వెంకటాపురం (నూగూరు)/గోవిందరావుపేట/ కృష్ణకాలనీ, మే 25 : వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భాగంగా చివరి రోజు ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో బీఆర్ఎస్ నేతలు ముమ్మర ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మద్దతుగా పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. ఉన్నత విద్యావంతుడిని గెలిపిస్తే ప్రజల సమస్యలపై గళమెత్తుతాడని వివరించారు. ములుగు జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు గండ్రకోట సుధీర్‌యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు పలు కార్యాలయాల్లోని పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. బ్యాలెట్ పోర్టల్‌లో 3వ నంబర్‌పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పట్టభద్రులు, నాయకులు ఎనగందుల వెంకటేష్, ఎనగందుల శ్రావణ్, మేర్గు సంతోష్, మేర్గు నగేశ్, అజ్మీరా రాజునాయక్, చాంద్‌పాషా, తుల విజయ్, చుక్క నరేశ్, అనిల్, వినీల్ పాల్గొన్నారు. ఏటూరునాగారం మండలకేంద్రంతో పాటు షాపల్లి, కొండాయి గ్రామాల్లో ఎమ్మెల్సీగా ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ నేతలు పట్టభద్రులను కోరారు. ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, ఖాజాపాషా, కాళ్ల రామకృష్ణ, కుమ్మరి చంద్రబాబు, జాడి భోజారావు, సప్పిడి వెంకట్రాం నర్సయ్య, గండపెల్లి నర్సయ్య పాల్గొన్నారు. వెంకటాపురం (నూగూరు) మండలం వీఆర్‌కేపురం సర్పంచ్ పూనెం శ్రీదేవి, పార్టీ మండల అధికార ప్రతినిధి డర్రా దామోధర్ పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, డర్రా సతీశ్, మల్లికార్జునరావు, పోతురాజు, రమేశ్, సారయ్య, వెంకటేశ్వర్లు, అశోక్, నాగేశ్, రవిచంద్రమూర్తి, సూర్యం, వెంకన్న పాల్గొన్నారు. గోవిందరావుపేట మండలంలో పార్టీ మండల అధ్యక్షుడు లాకావత్ నర్సింహనాయక్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో రాకేశ్‌రెడ్డికి మద్దతుగా ప్రరచారం చేశారు. నాయకులు బొల్లం శివ, భూక్యా దేవానాయక్, మల్లేశ్‌గౌడ్, పక్రుద్దీన్, గురునాథ్, శ్రీనివాస్ పాల్గొన్నారు. భూపాలపల్లి పట్టణంలోని ఎండీ క్వార్టర్స్, సుభాష్‌కాలనీ, గాంధీనగర్, రాంనగర్ కాలనీల్లో బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్దాలతో గెద్దెనెక్కి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గట్టి బుద్ధిచెప్పాలన్నారు. జైలు జీవితం అనుభవించిన వ్యక్తి, ఓ బ్లాక్ మెయిలర్ తీన్మార్ మల్లన్నకు టికెట్ ఇచ్చి చట్టసభల్లోకి పంపాలని చూస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టి నిరుద్యోగుల బాధలు తెలిసిన బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు.

కృష్ణకాలనీ : సుభాష్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రచారం లో కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేశ్, నాయకులు సెగ్గం సిద్ధు, నాగుల దేవేందర్‌రెడ్డి, చుక్క బాలరాజు, మచ్చ భద్రయ్య, బుర్ర రాజు, శ్రీకాంత్ పటేల్, రాకేశ్, తిరుపతి పాల్గొన్నారు.

కోడ్ ముగియగానే సంక్షేమ పథకాలు

భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్, మే 25 : ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అన్ని సంక్షేమ పథకాలు ప్రారంభమవుతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా భూపాలపల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సీపీఐ, సీపీఐ (ఎం) నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని ప్రతి హామీని నెరవేరుస్తామని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


విత్తన షాపులో ప్రతాలు పరిశీలిస్తున్న ఏవో ప్రభావతి

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

మహదేవపూర్, మే 25 : నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి ముల్కల ప్రభావతి హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంతో పాటు బొమ్మాపూర్, బెగ్లూర్, సూరారం గ్రామాల్లోని విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విత్తన ప్యాకెట్ల లాట్ నంబర్, గడువు తేది, ఎమ్మార్పీని పరిశీలించారు. డీలర్‌లు విత్తన క్రయ విక్రయాల్లో నిబంధనలు పాటించాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందిచాలన్నారు. ఆమె వెంట ఏఈవోలు ధర్మేందర్, రచన, రైతులు ఉన్నారు.

కాటారం : రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో

వానకాలం పంటల సాగుపై అవగాహన

కాటారం/రేగొండ, మే 25 : వానకాలం పంటల సాగు, విత్తనాల కొనుగోలుపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు శనివారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కాటారం మండలంలోని రేగులగూడెం, రేగొండ మండలం బాగిర్దిపేట, కొడవటంచ, తిరుమలగిరి, జగ్గయ్యపేట తదితర గ్రామాల్లో ఏవోలు రామకృష్ణ, వాసుదేవరెడ్డి మాట్లాడుతూ రైతులు విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధీకృత డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలని, రసీదును తప్పక తీసుకోవాలని, విత్తన ప్యాకెట్, బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు దాచుకోవాలన్నారు. కంపెనీ ముద్ర, లోగో, ఎమ్మార్పీ, ఎక్స్‌పైరీ తేదీని పరిశీలించాలన్నారు. కార్యక్రమాల్లో ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

కారు, బైక్ ఢీకొని ఒకరి మృతి

రాజు (ఫైల్)

గణపురం, మే 25: కారు, బైక్ ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని లక్ష్మీరెడ్డిపల్లి వద్ద శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. రేగొండ మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన ఇంచర్ల రాజు (24), మామిండ్ల నవీన్ శనివారం తెల్లవారుజామున బైక్‌పై భూపాలపల్లి నుంచి స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో లక్ష్మీరెడ్డిపల్లి సమీపంలో వెనుక నుంచి అతివేగంగా వచ్చి ఢీకొంది. దీంతో రాజు, నవీన్‌కు తీవ్ర గాయాలు కాగా, స్థానికులు వెంటనే అంబులెన్స్‌లో వరంగల్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాజు మృతి చెందగా, నవీన్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కొడుకును హత్య చేసిన తండ్రి అరెస్ట్

రేగొండ, మే 25 : మాట వినడం లేదని కన్న కొడుకును హత్య చేసిన తండ్రిని అరెస్ట్ చేసినట్లు చిట్యాల సీఐ మల్లేశ్‌యాదవ్ తెలిపారు. శనివారం రేగొండ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రేగొండ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పెరుగు లింగమూర్తి కొడుకు సాయి గణేశ్ గత ఏడాది నవంబర్‌లో అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఈ నేపథ్యంలో కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా విచారించగా తన మాట వినడం లేదని, వ్యాపారంలో నష్టం చేయడంతో పాటు వ్యసనాలకు బానిస అవుతున్నాడన్న కారణంతో తానే కొడుకునే హత్య చేసినట్లు తండ్రి లింగమూర్తి ఒప్పుకున్నాడు. దీంతో ఆయనను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఎస్సై రవికుమార్ పాల్గొన్నారు.

కమలాపూర్ అడవిలో గుర్తు తెలియని శవం

భూపాలపల్లి రూరల్, మే 25 : భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్-కమలాపూర్ అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి (32) శవాన్ని గుర్తించినట్లు సీఐ నరేశ్‌కుమార్ శనివారం తెలిపారు. మృతుడి కుడి చేతికి స్టీల్ రాడ్, నడుముకు రెండు వరుసల ఎర్రని మొలతాడు, నల్ల ప్యాంట్, విమల్ కంపెనీ బనియన్, నడుముకు క్లాసిక్ బెల్ట్ ఉన్నట్లు వివరించారు. వ్యక్తి వివరాలు ఎవరికైనా తెలిసినా, ఎక్కడైనా తప్పిపోయినా భూపాలపల్లి పోలీసులకు సంబంధించిన 8712 658110, 9849199774 నంబర్లకు తెలపాలని సీఐ కోరారు.

ఇసుక రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు

చిట్యాల, మే 25 : మండలంలోని నవాబుపేట చలివాగు నుంచి ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను గ్రామస్తులు శనివారం అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సాద రాజు, నరేశ్, రవి, శ్రీను, మల్లేశ్, బాలకృష్ణ 100కు డయల్ చేయగా అక్కడికి పోలీసులు చేరుకొని ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయంపై ఎస్ఐ శ్రావణ్ కుమార్‌ను వివరణ కోరగా రెండు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నామని, అభివృద్ధి పనుల కోసమా? లేక అక్రమ రవాణా చేసున్నారా? అనే విషయమై విచారిస్తున్నట్లు తెలిపారు.

గీత కార్మికుడికి పరామర్శ

వెంకటాపూర్, మే 25 : మండలకేంద్రానికి చెందిన దేశిని రాజు గౌడ్ ఇటీవల తాటి చెట్టుపై నుంచి పడి గాయపడగా శనివారం గౌడ హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అనంతుల రమేశ్‌గౌడ్ పరామరన్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజుకు ఎక్స్గ్రేజ్, బీసీ కార్పొరేషన్ నుంచి ఎక్స్‌గ్రేషియా, దవాఖాన ఖర్చుల కోసం దరఖాస్తు చేస్తామన్నారు. ఆరు నెలల నుంచి గాయపడిన, చనిపోయిన గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్ గ్రేషియా, వైద్య ఖర్చులు చెల్లించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కల్లుగీత కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియమించి, రూ.500 కోట్ల నిధులు కేటాయించాలన్నారు. పరామర్శించిన వారిలో తిప్పని రవీందర్‌గౌడ్, రమేశ్, భద్రయ్య, భిక్షపతి, సారంగపాణి, అశోక్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సరుకులు అందజేత

కాళేశ్వరం, మే 25 : మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఇటీవల మృతి చెందిన దుగ్గె లక్ష్మణ్ కుటుంబాన్ని బ్రాహ్మణ సంఘం సభ్యులు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో మాడుగుల పవన్ శర్మ, భాస్కర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

ములుగు, భూపాలపల్లి కలెక్టర్లు ఇలా త్రిపాఠి, భవేశ్ మిశ్రా

ములుగు రూరల్/భూపాలపల్లి రూరల్, మే 25 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్లు ఇలా త్రిపాఠి, భవేశ్ మిశ్రా తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా 10,299 మంది ఓటర్లుండగా, ఏడు రూట్లు, 12 లొకేషన్లలో 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ములుగు మండలంలో 4, వెంకటాపూర్, గోవిందరావుపేట, ఏటూరునాగారం, మంగపేట, వెంకటాపురం(నూగూరు) మండలాల్లో రెండు చొప్పున, తాడ్వాయి, కన్నాయిగూడెం, వాజేడు మండలాల్లో ఒక్కో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 12,535 మంది పట్టభద్రులు ఓటుహక్కును వినియోగించుకోనున్నారని, 16 పోలింగ్ కేంద్రాల పరిధిలో 19 మంది పీవోలు, 19 మంది ఏపీవోలు, 38 మంది ఓపీవోలు, 16 మంది మైక్రో అబ్జర్వర్లు, నలుగురు సెక్టార్ అధికారులను నియమించినట్లు తెలిపారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న చైర్మన్

మల్లూర్, మే 25 : మండలంలోని తాడిచర్ల పీఏసీఎస్ కార్యాలయంలో 200 జీలుగ విత్తన బస్తాలు అందుబాటులో ఉన్నట్లు చైర్మన్ చెప్యాల రామరావు శనివారం తెలిపారు. 30 కేజీల బస్తాకు రూ. 1,116 చెల్లించాలన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు ఆధార్ కార్డు, పట్టదారు పాస్‌బుక్ జిరాక్స్‌తో తాడిచెర్ల పీఏసీఎస్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. రుద్రారం, ఎడ్లపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రైతులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. రాబోయే రోజుల్లో అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు తాజుద్దీన్‌తోపాటు రైతులున్నారు.

మాట్లాడుతున్న ములుగు ఎస్పీ శబరీష్

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్

ములుగు ఎస్పీ డాక్టర్ శబరీశ్

ములుగు, మే 25 (నమస్తే తెలంగాణ) : రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించే వ్యాపారులపై పీడీ యాక్టు నమోదు చేస్తామని ఎస్పీ డాక్టర్ పీ శబరీశ్ హెచ్చరించారు. సీసీఎస్ సీఐ ఆధ్వర్యంలో ములుగులో విత్తన డీలర్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ విత్తనాలు అవసరమయ్యే రైతులు వాటిని కొనే ముందు క్యూఆర్‌కోర్డును స్కాన్ చేసి సరి చూసుకోవాలన్నారు. అధిక ధరలకు విత్తనాలు అమ్మిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, రైతులు మోసపోయినట్లు గ్రహిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాల వారీగా ఎస్సైలు, సీఐలు అధ్యక్షతన నకిలీ విత్తనాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే 8712670115 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా వ్యవసాయ అధికారి విజయచందర్, ఏడీఏ శ్రీపాల్, సీఐలు శ్రీనివాస్, శ్రీధర్, రంజిత్‌కుమార్, ఎస్సైలు వెంకటేశ్వర్, కమలాకర్, రాజు, పోలీస్ అధికారులతో పాటు జిల్లాలోని విత్తనాలు, ఎరువుల దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

పునరుద్ధరణ పనుల్లో వేగం పెంచాలి

- సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు 15 రోజుల్లో పూర్తి చేయాలి
- పాఠశాలల్లో విద్యార్థుల శాతం పెంచాలి
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

రేగొండ : అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న భూపాలపల్లి కలెక్టర్

భూపాలపల్లి రూరల్/రేగొండ, మే 25: బీరసాగర్ పంప్‌హౌస్ పునరుద్ధరణ, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేస్తున్న మరమ్మతు పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన రేగొండ మండలం భాగిర్దిపేట, గూడేపల్లి, మడతపల్లి, రంగయ్యపల్లి, గోరికొత్తపల్లి మండలంలోని చిన్నకోడెపాక, రూపిరెడ్డిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న పనులను పరిశీలించడంతో పాటు కలెక్టరేట్‌లో బీరసాగర్ పంప్‌హౌస్ మరమ్మతు పనులు, ఎర్ర చెరువులకు చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి నీటి సరఫరా, తదితర అంశాలపై రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బీరసాగర్ పంప్‌హౌజ్ పునరుద్ధరణ పనుల్లో పురోగతి ఉందని, ఇంకా వేగం పెంచాలన్నారు. పంపుహౌస్ ముంపునకు గురికాకుండా కాంక్రీట్‌తో పటిష్టమైన రక్షణ గోడ నిర్మించాలని, పంప్‌హౌస్ వద్ద గోదావరిలో ఇసుక తీసేందుకు ఎన్‌జీటీ అనుమతి తీసుకోవాలని తెలిపారు. నీటిని జూలై 10 వరకు పంప్ చేస్తామని ఏజెన్సీ హామీ ఇచ్చిందని, మిగిలిన మందిరం, చెరువు పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. గారేపల్లి పంప్‌హౌస్ వద్ద సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మందిరం, ఎర్ర చెరువు, కొత్త ట్యాంక్, గారేపల్లి ట్యాంక్ మరమ్మతులు, పునరుద్ధరణ పనులు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలల పునః ప్రారంభం నాటికి పనులను నాణ్యతతో పూర్తిచేయాలని, లేనిపక్షంలో ఆధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు తాగు నీరు, విద్యుత్ వంటి వసతులు కల్పించడంతోపాటు ఆవరణలో వర్షపు నీరు ఇంకిపోవడానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈఈ యాదగిరి, విద్యుత్ ఎస్ఈ మల్చూర్, ఆర్డీవో మంగీలాల్, రేగొండ మండల ప్రత్యేకాధికారి సామ్యూల్, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

మల్లూరులో ఘనంగా సదస్యం

సదస్యం నిర్వహిస్తున్న అర్చకులు

మంగపేట, మే 25 : మల్లూరు హేమాచల లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో కల్యాణ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. రథోత్సవం ముగిశాక శనివారం ఆదిలక్ష్మి-చెంచులక్ష్మి అమ్మవార్ల సహిత స్వామి వారిని పల్లకీలో గుట్ట పైకి తీసుకొచ్చి యాగశాలలో ఆసీనులను చేశారు. హోమాలు, గరుడ దీపం తదితర పూజా క్రతవులను నిర్వహించారు. భక్తులు చింతామణి సెలయేటిని సందర్శించి, పుణ్య స్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకున్నారు. సంప్రదాయం ప్రకారంగా రాత్రి పది గంటల వరకు సదస్యం (వేద ఆశీర్వచనం), ఉంజల్ సేవా, లక్ష్మీ హయగ్రీవ స్తోత్ర పారాయణం క్రతవులు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఇన్‌చార్జి ఈవో మహేశ్, స్థానిక ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కామల రాజశేఖరశర్మ, భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు అమరవాది మురళీకృష్ణమాచార్యుల బృందం, మురళీశర్మ, కారంపూడి పవన్‌కుమార్ ఆచార్యులు, ఈశ్వర్‌చందుశర్మ, వెంకటనారాయణశర్మ, రాజీవ్‌శర్మ, సీతారాములు, సుధీర్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

గణపురం, మే 25 : మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు నరహరి ఆదిరెడ్డి మృతి చెందగా శనివారం మాజీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

సౌకర్యాలను అడిగి తెలుసుకుంటున్న జడ్జి కన్నయ్యలాల్

బాల సదనాన్ని సందర్శించిన జడ్జి

ములుగురూరల్, మే 25 : జిల్లా కేంద్రంలోని బాల సదనాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టీ కన్నయ్యలాల్ శనివారం సందర్శించారు. చిన్నారులకు అందుతున్న సౌకర్యాలు, వసతులను అడిగి తెలుసుకున్నారు. వసతితో పాటు భోజన సదుపాయాన్ని పరిశీలించారు. జడ్జి వెంట జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ సర్ణలత లెనినా, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్, బాల సదనం సూపరింటెండెంట్ సుమతి, ప్రొటెక్షన్ ఆఫీసర్ కృష్ణవేణి, కౌన్సిలర్ రాణి ఉన్నారు.

27న ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు

భూపాలపల్లి రూరల్/ములుగు రూరల్, మే 25 : నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో ఉద్యోగులకుఈ నెల 27న ప్రత్యేక సాధారణ సెలవు (స్పెషల్ క్యాజువల్ లీవ్)ను ఎన్నికల సంఘం ప్రకటించిందని భూపాలపల్లి, ములుగు కలెక్టర్లు భవేశ్ మిశ్రా, ఇలా త్రిపాఠి శనివారం తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో పనిచేస్తున్న బోనఫైడ్ ఓటర్లు సీఎల్ వినియోగించుకోవచ్చని తెలిపారు. ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు అధికారికంగా సెలవు ఇవ్వనప్పటికీ విధులకు ఆలస్యంగా వచ్చేందుకు వెసులుబాటు కల్పించడం జరిగిందని, యాజమాన్యాలు సహకరించాలన్నారు. పట్టభద్రులు విధిగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కలెక్టర్లు కోరారు.

పశువులను అక్రమ
రవాణా చేస్తే చర్యలు

గోవిందరావుపేట, మే 25 : పశువులను అక్రమ రవాణా చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఎస్సై కమలాకర్ అన్నారు. ఎస్సీ ఆదేశాల మేరకు శనివారం ఉదయం సిబ్బందితో కలిసి పస్రాలో పెట్రోలింగ్ చేస్తుండగా ఐదు బొలెరో వాహనాల్లో 29 పశువులను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. పది మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారితో వరంగల్‌కు చెందిన సాజిత్, ఫిరోజ్, పేరూరుకు చెందిన సోమ్లా, నాని, రామచంద్రాపురానికి చెందిన లావుడ్యా రాము, బానోత్ వెంకన్న, ఈము, సాయిపురానికి చెందిన సాదుల్లా, మదనపల్లికి చెందిన అన్నెం శివకృష్ణ, ములుగుకు చెందిన గుఫ్రాన్, సోమ్లాతండాకు చెందిన మూడు శ్రీనివాస్ ఉన్నట్లు వివరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కమలాకర్ తెలిపారు.

తల్లిదండ్రులను కోల్పోయిన
పిల్లలకు సాయం

మంగపేట, మే 25 : మండలకేంద్రంలో ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు పిల్లలకు జ్వాలా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల ద్వారా సమకూర్చిన సాయాన్ని శనివారం అందజేశారు. పొదుమూరుకు చెంది ట్రాక్టర్ డ్రైవర్ యాకూబ్ ఇటీవల మృతి చెందాడు. భర్త మృతిని తట్టుకోలేక భార్య రేష్మ కూడా ఆత్మహత్య చేసుకున్నది. దీంతో పిల్లలిద్దరూ అనాథలు కావడంతో జ్వాలా ట్రస్టు ఆధ్వర్యంలో సేకరించిన రూ. 25 వేలు, 25 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ కోడెల నరేశ్, ప్రధానకార్యదర్శి మునిగాల రాకేశ్, ఉపాధ్యక్షుడు కస్ప ముకుందాం, కోశాధికారి కొండపర్తి నగేశ్, ప్రచారకార్యదర్శి గగ్గురి మహేశ్, గౌరవసలహాదారులు సయ్యద్ బాబా, వెంకటేశ్వర్లు, ఖాజా పాషా, చోటు పాల్గొన్నారు.

అక్రమంగా వేసిన రోడ్డును తొలగించాలి

భూముల్లో నుంచి వేసిన రోడ్డును చూపుతున్న బాధితులు

మంగపేట, మే 25 : మండలంలోని బోరునర్సాపురం శివారు గోదావరి నుంచి లారీల ద్వారా ఇసుక తరలించడానికి తమ పంట పొలాలను ఆక్రమించి వేసిన రోడ్డును తొలగించాలని రైతులు శానికొమ్ము రమణమ్మ, ఎక్కటి రమాదేవి, గుర్రాల గణేశ్‌బాబు అన్నారు. శనివారం వారు భూములు ఆక్రమణకుకు గురైన ప్రదేశంలో మహిళా రైతు రమణమ్మ మాట్లాడారు. తమకున్న నాలుగు ఎకరాల పొలం కౌలుకు ఇచ్చామని, స్థానికంగా లేనిది ఆసరా చేసుకున్న గ్రామానికి చెందిన నేలపట్ల రామచంద్రారెడ్డి పావు ఎకర పొలం ఆక్రమించి రోడ